నేషనల్ 'డాక్టర్స్ డే' Happy Doctors Day శుభాకాంక్షలు... Special Feature

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

నాయుడుపేట టౌన్ : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్టు ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తెలిపారు. ఆమె సోమవారం తిమ్మాజి కండ్రిగ రోడ్డు నుంచి చిగురుపాడు వరకు రూ.1.95 కోట్లతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, తారు రోడ్డును ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బుధవారం నుంచి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోనూ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను వివరిస్తామన్నారు.

ఏఐఎస్ఎఫ్ నేతల ధర్నా

గూడూరు రూరల్ : విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.శశికుమార్ డిమాండ్ చేశారు. ఆయన సోమవారం ఆ సంఘం నాయకులతో కలిసి గూడూరు పట్టణంలోని సనత్‌నగర్‌లో ఉన్న శ్రీచైతన్య స్కూల్ వద్ద ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతూ స్కూల్‌లోనే యూనిఫాం, బుక్స్, తదితర సామగ్రిని విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపించారు. టెక్నో, ఐఐటీ, ఒలంపియాడ్ వంటి పేర్లతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నిర్వహిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్టు విమర్శించారు. అనంతరం డిప్యూటీ డీఈవో సనత్‌కుమార్ పాఠశాలను తనిఖీ చేసి పుస్తకాలు విక్రయిస్తున్న గదిని సీజ్ చేశారు.